**విజయవాడ నగర పోలీస్ కమీషనర్  కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.03.02.2021.**

## <u>మాస్కులు లేకుండా తిరిగే వారికి జరిమానా విధించిన విజయవాడ పోలీసులు</u>

కోవిడ్-19 సందర్భంగా విపరీతంగా కరోన కేసులు పెరిగిపోవడంతో ప్రజలు విచ్చల విడిగా ఎటువంటి సామాజిక బాధ్యతను పాటించకుండా దానిని విస్మరించి ఎటువంటి మాస్కులు, భౌతిక దూరం పాటించకుండా తిరగడంతో విజయవాడ నగరంలో కరోనా కేసులు పెరిగిపోవడం జరుగుతుంది.

ఈ క్రమంలో కరోన కేసులు కట్టడి దృష్ట్యా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహించి రోడ్ల మీద మాస్కులు లేకుండా తిరుగుతున్న వారిని గుర్తించి వారికి జరిమానాలను విధించడం జరిగింది.

**ఈ సందర్భంగా ది.03.02.2021వ తేదీన విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలలో మాస్కులు లేకుండా తిరుగుతున్న వారిని గుర్తించి వారిపై 25 కేసులు నమోదు చేసి రూ.2,500/-లు జరిమానా విధించడం జరిగింది.**

విజయవాడ నగర ప్రజలు బయటకు వచ్చే వారు విధిగా మాస్కులను ధరించి తమకు తాము కరోన బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మాస్కులు ధరించాలని, యిందుకు భిన్నంగా వ్యవహరించిన వారికి జరిమానా విధించడం జరుగుతుందని తెలియపర్చడమైనది.

-- xx --